# COMMISSIONER OF COLLEGIATE EDUCATION
# GOVERNMENT OF ANDHRA PRADESH
## GOVERNMENT DEGREE COLLEGE – RAJAMPETA
## YSR KADAPA DT.




# NEWS LETTER

FEBRUARY
2026

## GOVERNMENT DEGREE COLLEGE
# RAJAMPETA

NEWS LETTER **TELUGU**FOR THE MONTH OF FEBRUARY-2026

“NEWS PAPERS ARE THE WORLD’S MIRRORS”



డా.బి.పురుషోత్తమ్

M.Sc., B.Ed., Ph.D.

ప్రిన్సిపాల్




కళాశాల అధ్యాపక సిబ్బంది

# విషయ సూచిక

| నెల | సంవత్సరం |
|---|---|
| ఫిబ్రవరి | 2026 |


## సంపాదక వర్గం

డా.బి.పురుషోత్తం

ప్రిన్సిపాల్

ప్రధాన సంపాదకులు

శ్రీ యస్..జయ చంద్రబాబు

IQAC కోఆర్డినేటర్, రసాయన శాస్త్ర ఉపన్యాసకులు

శ్రీ యస్. చాన్ బాష

ఆంగ్లోపన్యాసకులు

ఆంగ్ల సంచిక సంపాదకులు

శ్రీ బి.నాగరాజ,

అధ్యాపకులు, తెలుగు విభాగం

శ్రీ నరేష్ బెహేరా,

అధ్యాపకులు, కంప్యూటర్ విభాగం

సాంకేతిక సహకారం

చందు 2nd బి.కామ్(CA)

విద్యార్థి కన్వీనర్



| Contents | Page No: |
|---|---|
| 1. APAAR పై వర్క్ షాప్ కు సిబ్బంది హాజరు | 05 |
| 2.AI ఆన్లైన్ తరగతులకు సిబ్బంది హాజరు | 06 |
| 3. అంతర్జాతీయ సదస్సుకు కళాశాల విద్యార్థుల హాజరు | 07 |
| 4.సర్టిఫికేట్ కోర్సులు ప్రారంభం | 08 |
| 5.అంతతర్జాతీయ మాతృభాషా దినోత్సవం కార్యక్రమం నిర్వహణ | 09 |
| 6.జాతీయ సైన్సు దినోత్సవం కార్యక్రమం నిర్వహణ | 10 |
| 7.జాతీయ సైన్సు దినోత్సవం కార్యక్రమంలో "రామన్ ఎఫెక్ట్" ప్రయోగం | 11 |
| 8.జాతీయ సైన్సు దినోత్సవం కార్యక్రమంలో విద్యార్థుల ప్రదర్శనలు | 12 |
| సాహిత్యం<br>8.మాతృభాష ప్రాముఖ్యత మరియు పరిరక్షణ -రమణి రమ్య<br>9. మన బాల్యంలో ఒక మధుర క్షణం -బి.మహాలక్ష్మి | 13 |

ఫిబ్రవరి 2026 నెలలో జరిగే అన్ని ఈవెంట్‌ల గురించి ప్రిన్సిపాల్ సంక్షిప్త అవలోకనం



డా.బి.పురుషోత్తమ్

M.Sc., B.Ed., Ph.D.

ప్రిన్సిపాల్

**ప్రిన్సిపాల్ డెస్క్ నుండి (అన్ని ఈవెంట్ ల సంక్షిప్త అవలోకనం) :**

ఫిబ్రవరి నెలలో మా కళాశాల పాఠ్యాంశాలలో ప్రగతిశీలత, పాఠ్యేతర అంశాల పట్ల విస్తృతమైన కృషికి, కళాశాల అభివృద్ధికి నేను మా సిబ్బంది ప్రతినెలా సానుకూలంగా ఆలోచిస్తామని ఆశిస్తున్నాను. సిబ్బంది మరియు విద్యార్థులు సాధించిన విజయాలు ఈ న్యూస్ లెటర్ ఎడిషన్ లో చేర్చబడ్డాయి.

| * | ఫిబ్రవరి-20 | ఫిబ్రవరి-21 | * |
|---|---|---|---|
| |  |  | |
| * | **జాతీయ సామజిక న్యాయ దినోత్సవం** | **అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం** | * |

## 03-02-2026 APAAR పై వర్క్ షాప్ కు సిబ్బంది హాజరు




ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి అధ్వర్యంలో జరిగిన ఒక రోజు రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ లో కళాశాల జువాలజీ విభాగానికి చెందిన అధ్యాపకులు బి.సుజాతగారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం యోగివేమన విశ్వవిద్యాలయంలో ఫిబ్రవరి 3వ తేదీన జరిగింది. వన్ నేషన్. వన్ స్టూడెంట్ అనే అంశం పై ఈ వర్క్ షాప్ లో శిక్షణ ఇచ్చారు.



A One Day State Level Workshop on

APAAR

CREDIT SEEDING

Organized by A.P. State Council of Higher Education
In association with National Academic Depository (NAD)
University Grants Commission, New Delhi

Certificate of Participation


This is to certify that

B Sujatha, Lecturer in Zoology
Government Degree College, Rajampet.

has successfully participated in A One Day State Level Workshop on APAAR (Credit Seeding)
organized by Andhra Pradesh State Council of Higher Education, Mangalagiri
in association with National Academic Depository (NAD) University Grants Commission, New Delhi
held on 03rd February 2026 at Yogi Vemana University, Kadapa

| Name of the Officer<br>Nodal Officer, APAAR<br>Yogi Vemana University, Kadapa | Prof. Raja Shekhar Bellamkonda<br>Vice-Chancellor<br>Yogi Vemana University, Kadapa | Prof. K. Ratna Shiela Mani<br>Vice-Chairperson<br>APSCHE | Dr. P. Anil Kumar<br>State Nodal Officer<br>APAAR & SAMARTH |
|---|---|---|---|

09-02-2026 AI ఆన్లైన్ తరగతులకు సిబ్బంది హాజరు





ఫిబ్రవరి 9 నుండి ప్రారంభమైన ఆన్లైన్ AI శిక్షణా తరగతులకు కళాశాల సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల లోని డిజిటల్ గదిలో ఏర్పాటు చేసిన తరగతులకు సిబ్బంది హాజరయ్యారు.

## 12-02-2026 అంతర్జాతీయ సదస్సుకు కళాశాల విద్యార్థుల హాజరు







కడప లోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో ఫిబ్రవరి 12 గురువారం జరిగిన అంతర్జాతీయ సదస్సుకు కళాశాల విద్యార్థులు మరియు సిబ్బంది హాజరయ్యారు. “అడ్వాన్సెస్ ఇన్ బయో టెక్నాలజీ ఫర్ సస్టైనబుల్ ఎనర్జీ, ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ అండ్ హ్యూమన్ హెల్త్ “ అనే అంశం పై కడప లోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో జరిగిన అంతర్జాతీయ సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరపు బోటనీ మరియు జువాలజీ విద్యార్థులు పాల్గొన్నారు. సిబ్బంది బి.భాస్కర్ రావు గారు మరియు డా.యన్.చంద్రమోహన్ గారు పాల్గొన్నారు.

## 18-02-2026 సర్టిఫికేట్ కోర్సులు ప్రారంభం







2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి కళాశాలలో సర్టిఫికేట్ కోర్సులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగు విభాగం అధ్వర్యంలో "న్యూస్ రైటింగ్ స్కిల్స్ ఇన్ జర్నలిజం" అనే అంశంపై, ఆంగ్ల విభాగం అధ్వర్యంలో "కమ్యూనికేషన్ అండ్ సాఫ్ట్ స్కిల్స్" అనే అంశంపై, జువాలజీ విభాగం అధ్వర్యంలో "ఫుడ్ అండ్ న్యూట్రిషన్" అనే అంశంపై, హిస్టరీ విభాగం అధ్వర్యంలో "ఎంప్లాయిమెంట్ ఇన్ టూరిజం" అనే అంశం పై, మరియు పొలిటికల్ సైన్సు విభాగం అధ్వర్యంలో "ఇ-గవర్నెన్స్' అనే అంశంపై సర్టిఫికేట్ కోర్సులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.పురుషోత్తమ్ గారు  సర్టిఫికేట్ కోర్సుల ప్రాధాన్యతను తెలియపరిచారు. ఉదయం జరిగిన కార్యక్రమంలో సిబ్బంది యస్.చాన్ బాషా గారు, బి.నాగరాజ గారు, జె.రవీంద్ర బాబు గారు, రాజ నారాయణ గారు, ఓ.గీత గారు, వి.మాలతి గారు అలాగే మధ్యాహ్నం జరిగిన కార్యక్రమంలో శివరామి రెడ్డి గారు, బి.భాస్కర్ రావు గారు, డా.యన్.చంద్రమోహన్ గారు, బి.సుజాత గారు తదితరులు పాల్గొన్నారు.














## 23-02-2026 అంతతర్జాతీయ మాతృభాషా దినోత్సవం కార్యక్రమం నిర్వహణ











అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా కళాశాలలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం భాషా విభాగాల అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంగ్ల విభాగ అధ్యాపకులు యస్.చాన్ భాషా గారు, వి.పార్వతి గారు మాతృ భాష యొక్క ప్రాధాన్యతను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది బి.నాగరాజ, ఓ.గీత గారు పాల్గొన్నారు.

# 28-02-2026  జాతీయ సైన్సు దినోత్సవం కార్యక్రమం నిర్వహణ




సి.వి.రామన్ జయంతి సందర్భంగా సైన్సు విభాగం అధ్వర్యంలో కళాశాలలో జాతీయ సైన్సు దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.పురుషోత్తమ్ గారు సి.వి.రామన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. విద్యార్ధులు శాస్త్రీయ పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ అధ్యాపకులు శివరామిరెడ్డి గారు “రామన్ ఎఫెక్ట్” ప్రయోగం చేసి కాంతి ఎలా విక్షేపనం చెందుతుందో ప్రయోగాత్మకంగా విద్యార్ధులకు చూపించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వైస్ ప్రిన్సిపాల్ గారు యన్.వెంకట నరసయ్య గారు, యస్.భాస్కర్ రావు గారు, బి.నాగరాజ గారు, కృష్ణమూర్తి గారు, డా.యన్.చంద్రమోహన్ గారు, బి.సుజాత గారు, బి.నగేష్ బాబు గారు తదితరులు పాల్గొన్నారు.






# జాతీయ సైన్సు దినోత్సవం కార్యక్రమంలో “రామన్ ఎఫెక్ట్” ప్రయోగం
















## సైన్సు ప్రదర్శనలను తిలకిస్తున్న ప్రిన్సిపాల్ గారు మరియు విద్యార్థులు.






Water Vascular system in Star fish - working model




Blood circulation system






Types of eggs & Animal cell structure

# సాహిత్య విభాగం

## మాతృభాష ప్రాముఖ్యత మరియు పరిరక్షణ




కె.రమణి నవ్య

1st B.Com(CA)


**పరిచయం :-**

మాతృభాష అంటే మనం చిన్నప్పటి నుంచి ఇంట్లో నేర్చుకునే భాష . అమ్మ నాన్నలతో, కుటుంబ సభ్యులతో మాట్లాడే మొదటి భాషను మాతృభాష అంటారు. ప్రతి ఒక్కరికీ తన మాతృభాషపై ప్రత్యేక మైన అనుబంధం ఉంటుంది.

**మాతృభాషా దినోత్సవం ఎప్పుడు జరుపుకుంటారు?**

ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21 న మాతృ భాషా దినోత్సవం జరుపు కుంటారు. ఈ రోజు మన భాష ప్రాముఖ్య తను గుర్తు చేసే రోజు. ప్రపంచంలోని అన్ని భాషలను గౌరవించాలి అనే సందేశాన్ని ఈ రోజు ఇస్తుంది.

**మాతృభాష ప్రాముఖ్యత**

**1. భావ వ్యక్తీకరణ**

మన మనసులోని భావాలను సులభంగా చెప్పగలిగేది. మాతృభాషే. మనకు అర్థమయ్యేలా, సహజంగా మాట్లాడగలిగేని ఇదే.

**2. చదువుల్లో ఉపయోగం**

పిల్లలు మాతృభాషలో చదివితే పాఠాలు త్వరగా అర్థమవుతాయి. మంచి ప్రనాది ఏర్పడుతుంది.

**3. సంస్కృతి మరియు సంప్రదాయాలు**

మన కథలు, పాటలు, సామెతలు అన్నీ మాతృభాషల నే ఉంటాయి. భాష లేకపోతే సంస్కృతి ఉండదు.

**4. ఆత్మవిశ్వాసం**

మాతృ భాషలో మాట్లాడినప్పుడు మనకు ధైర్యం, నమ్మకం పెరుగుతుంది.

**పాఠశాలల్లో జరుపుకునే విధానం**

మాతృభాషా దినోత్సవం రోజున పాఠశాలల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలు, కవితా పఠనం, పాపలు, నాటికలు వంటివి చేస్తారు. విద్యార్థులకు భాష ప్రాముఖ్యతను తెలియజేసారు.

**ఆధునిక కాలంలో మాతృభాష స్థితి**

ఇప్పటి కాలంలో ఇంగ్లీష్ వంటి ఇతర భాషలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. ఉద్యోగాల కోసం ఇతర భాషలు అవసరం. కానీ మాతృభాషను నిర్లక్ష్యం చేయకూడదు. ఇంట్లో పిల్లలతో మాతృ భాషతో మాట్లాడాలి. పుస్తకాలు చదవాలి. సోషల్ మీడియా ద్వారా కూడా మన భాషను ఉపయోగించాలి. .

## మాతృభాషను కాపాడే మార్గాలు

1. ఇంట్లో మాతృభాషలో మాట్లాడాలి. ధూతృభాషలో ప్రస్తకాలు చదవాలి.

2. మాతృ భాష మన గౌరవం. అని మన గుర్తింపు, మన భాషను, ప్రేమించాలి, గౌరవించాలి. మాతృభాషా దినోత్సవం

మనకు ఈ విషయం గుర్తు చేస్తుంది.

3. పిల్లలకు కథలు చెప్పాలి.

4. భాషా దినోత్సవాలను ఘనంగా జరుపుకోవాలి.

5. మన భాషపై గర్వం కలిగి ఉండాలి

**"మాతృ భాషను కాపాడటం మనందరి బాధ్యత"**

# మన బాల్యంలో ఒక మధుర క్షణం



బి.మహాలక్ష్మి
1st B.Com(CA)

మీ జీవితంలో ఏ క్షణాలు ఇష్టం అంటే మారు మాట్లాడకుండా అందరూ ఇచ్చే సమాదానం ఒక్కటే...... నా బాల్యం లోని క్షణాలు అని. అంతటి గొప్ప స్థానం సంపాదించుకున్నది బాల్యం. అందువల్ల వయస్సు పెరిగే కొద్దీ బాల్యం పై మరింత గౌరవం పెరుగుతుంది. కల్మషం లేని ఈర్ష్య, పగ లేని కోపం ఈ వయస్సులోనే ఉంటాయి. మరి ఆ బాల్యాన్ని ఒకసారి తడిమి చూద్దామా...!

చిన్న పిల్లలకు చాలా మంచి ఊహాశక్తి ఉంటుంది. వారు ఎక్కువసేపు తమ ఊహల ప్రపంచంలోనే జీవిస్తారు. కథలు వింటున్నప్పుడు వారు రాజు, రాణి, యువరాజు, అడవి మరియు జంతువుల చిత్రాలను మనసులో ఊహించుకుంటారు.

ఎవరైనా వారికి భయంకరమైన కథలు చెప్పినప్పుడు, వారు మనసులో భయంకరమైన దృశ్యాలను కూడా ఊహించుకుంటారు. కొన్నిసార్లు కొంతమంది తల్లిదండ్రులు పిల్లలను భయపెట్టినప్పుడు, పిల్లలు తమ మనసులో దెయ్యాలు మరియు రాక్షసులు చిత్రాలను ఊహించుకుంటారు.

పిల్లలు టెలివిషన్లో కార్టూన్లు చూస్తున్నప్పుడు, ఆ కార్టూన్లలో కనిపించే చిత్రాలు వారి మనసులో ముద్రపడతాయి. అవి చాలా కాలం వరకు చెరిగి పోవు. వారి మనస్సులో, ఊహల్లో అలాగే ఉండిపోతాయి. చాలాసార్లు పిల్లలు కార్టూన్ పాత్రలను అనుకరిస్తారు. కొన్నిసార్లు పిల్లలు అమ్మ, నాన్న, అన్నదమ్ముల్లా, అక్క చెల్లెల్ల లాగా కుటుంబాన్ని అనుకరిస్తూ ఆడేటప్పుడు చూడడం సరదాగా ఉంటుంది. కొందరు డాక్టర్ పాత్ర పోషిస్తారు. ఇంకొందరు టీచర్ పాత్ర పోషిస్తారు. ఒకరు దుకాణం ఓనర్ లాగా ఒకరు కస్టమర్ లాగా పాత్రలు పోషిస్తూ ఉంటారు.

ఇలా ఆటలలో పాత్రలు పోషిస్తూ తమకు తెలియకుండానే భవిష్యత్తును ఊహించుకుంటారు. ఆ ఆటలలో ఇంట్లో ఉన్న వస్తువులు ఉన్నట్లుగా ఊహించి వంట చేస్తారు. తింటారు. నిజంగా ఏమీ లేకపోయినా వారు వాటిని అనుకరిస్తారు. ఆ ఆటను నిజంగా ఉన్నట్లే ఆడుతారు. చివరికి వారు తమ స్వంత కలల ఇంటిని సృష్టించుకున్నట్లుగా భావిస్తారు.

పిల్లలు మాట్లాడేటప్పుడు ఆనందం, ప్రేమ, ధైర్యం, విజయం వంటి పాజిటివ్ మాటలు వాడాలి. అలా చేస్తే వారి మనస్సులో మంచి భావాలు పెరిగి వారు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతారు.

- **ఈ ప్రపంచం జీవించడానికి మంచి స్థలం.**
- **మన కుటుంబం అద్భుతమైనది.**
- **మనం చాలా సంతోషంగా ఉంటాము.**
- **మనం జీవితంలో గొప్ప విజయాలు సాధిస్తాము.**
- **మనం భవిష్యత్తులో గొప్ప పనులు చేస్తాము.**

**"పిల్లల మనస్సుతో మనం నాటిన బీజాల మీదే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది"**